తెలుగు దినపత్రిక

ప్రభాత jayabheridaily.com

# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 01
సంచిక : 135

పేజీలు : 4
వెల : 4

మల్కాజిగిరి

సోమవారం, 04-12-2023



జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలను కుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889

JB TV జయభేరి


## జయభేరి అక్షర తూటా



సీఎం పదవికి రాజీనామా చేసి
ఫామ్ హౌజ్ కు పయనమైన కేసీఆర్...

కాంగ్రెస్ విజయం సాధించి ఎప్పుడు సీఎం
కావాలి అనే ఆశలతో గెలిచిన కాంగ్రెస్ నేతలు...

గంపెడాశతో అడుగేసిన బిజెపి రెండెంకల స్థానానికి పరిమిత
మై చావు తప్పి కన్ను లొట్ట పోయినట్టుగా గెలవడం...

రెండు చోట్ల పోటీ చేసిన రేవంత్ రెడ్డి, కేసీఆర్, ఈటెల
రాజేందర్ కు ఒక్కొక్క సీటునే ప్రజలు కట్టబెట్టడం...

వారెవ్వా..
తెలంగాణ ప్రజల సాహసోపేతమైన నిర్ణయానికి
సలాం కొట్టాల్సిందే...

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్


మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889




'జయభేరి' కౌంటర్ విత్ కడారి కామెంట్స్

... 2 లో



కేసీఆర్ ఫామ్ హౌస్పయనం

2 లో



మేడ్చల్ గడ్డ.. మల్లారెడ్డి అడ్డా

3 లో



| తెలంగాణ 119/119 | |
|---|---|
| PARTY | WON |
| CONG+ | 65 |
| BRS | 39 |
| BJP+ | 8 |
| MIM | 7 |
| OTH | 0 |

# తెలంగాణ హస్త గతం

తెలంగాణ ఎన్నికల ఫలితాలు.. స్పష్టమైన ఆధిక్యంలో కాంగ్రెస్ పార్టీ
రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన..ప్రగతి భవన్ పేరు మార్పు!
తెలంగాణ అసెంబ్లీ ఓట్ల లెక్కింపు ఉత్కంఠభరితంగా కొనసాగుతోంది..
65 స్థానాల్లో మ్యాజిక్ ఫిగటర్ టచ్ చేసింది..

## 40 ఏళ్ల తర్వాత కేసీఆర్‌కు తొలి ఓటమి..!



- 1983 ఎన్నికల్లో టీడీపీ పోటీచేసి ఓటమి
- 1985లో సిద్ధిపేట నుంచి తొలిసారి గెలుపు
- ఐదుసార్లు పార్లమెంట్ సభ్యుడిగా విజయం

జయభేరి, హైదరాబాద్ :

ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమ పార్టీగా మొదలైన తెలంగాణ రాష్ట్ర సమితి.. తర్వాతి రాజకీయ పార్టీగా మారింది. 2014 ఎన్నికల్లో తొలిసారి అధికారం చేపట్టిన కేసీఆర్.. 2018లోనూ అద్భుత విజయం సాధించి రెండోసారి సీఎం అయ్యాయి. ఇక, తొలినాళ్లలో ఓటమితోనే ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. కాంగ్రెస్ నుంచి మొదలై.. ఆ తర్వాత టీడీపీలో చేరిన కేసీఆర్.. 1985 ఎన్నికల్లో మొదటి విజయాన్ని అందుకున్నారు. అక్కడ నుంచి విజయాన్ని తన ఇంటి పేరుగా మార్చుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా విజయాన్ని తన చిరునామాగా మల్చుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 1983 తర్వాత తొలిసారి ఓటమిని చవిచూశారు. 40 ఏళ్లలో 14 విజయాల తర్వాత ఆయనకు మరోసారి పరాజయం ఎదురయ్యింది. తెలంగాణ ఎన్నికల్లో గజ్వేల్, కామారెడ్డి నుంచి బరిలో నిలిచిన ఆయన.. ఓ స్థానంలో గెలిచి.. మరోచోట ఓడిపోయారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో 64 సీట్లు సాధించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తొమ్మిదిన్నరేళ్ల కేసీఆర్ పాలన ముగిసినట్టయ్యింది. మూడోసారి గెలిచి, దక్షిణాదిలో ఆ హ్యాట్రిక్ సాధించిన తొలి సీఎంగా నిలవాలనకున్న కేసీఆర్‌కు నిరాశ మిగిలింది. మాటలతో ప్రజలను మంత్రముగ్ధులను చేయడంలో కేసీఆర్‌ది అనితరసాధ్యమైన శైలి. ప్రజాస్వామ్య రాజకీయాల్లో ప్రసంగకళకు ఎంత ప్రాధాన్యం ఉందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. రాజకీయాల్లో ప్రాసంగికతను పిడికిట్లో పట్టి ఔపోసన పట్టడంలో ఆరితేరిన ఈ

మిగతా 2 లో



## కాంగ్రెస్‌కు కంగ్రాట్స్.. తెలంగాణ ప్రజలకు థ్యాంక్స్

- కాంగ్రెస్ పార్టీకి కంగ్రాట్స్ చెప్పిన కేటీఆర్
- ఈసారి గురి తప్పిందంటూ తన ట్వీట్‌కు రీట్వీట్
- ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుంటామని వెల్లడి

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖరారైంది. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్ చేశారు. తెలంగాణలో విజయబావుటా ఎగరేసిన కాంగ్రెస్‌కు కేటీఆర్ శుభాకాంక్షలు చెప్తూ ట్వీట్ చేశారు. ఈసారి

మిగతా 2 లో

## జంపింగులు షురూ...



- ఫలితాల రోజే జంపింగులు పర్వానికి శ్రీకారం
- కాంగ్రెస్ నేతలను కలిసి భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే
- మరో నలుగురు గులాబీ ఎమ్మెల్యే టచ్‌లో ఉన్నారని లీకులు
- రేవంత్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఇలా వచ్చాయో లేదో.. అప్పుడే జపింగ్ జపాంగులు మొదలవుతున్నాయి. అటు రిజల్ట్స్ వస్తుండగానే.. ఇటు బీఆర్ఎస్ నుంచి ఫస్ట్ వికెట్ కాంగ్రెస్ ఖాతాలో పడిపోయినట్టు తెలుస్తోంది. భద్రాచలం నుంచి గెలుపొందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే.. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలను కలిసిన ఫోటో ఇప్పుడు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకే తెరలేపింది. మరో నలుగురు ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్‌తో టచ్‌లోకి వచ్చినట్టు సమాచారం అందుతోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజార్టీ సీట్లు వచ్చాయి. బీఆర్ఎస్‌కు కేవలం 39 మాత్రమే వచ్చాయి. దీంతో.. 2018 ఎన్నికల తర్వాత జరిగిన సీన్ మరోసారి రిపీట్ అయ్యే ఛాన్స్ ఉంది. అయితే.. అప్పుడు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో జంపింగ్ జంపాంగులు జరగ్గా.. ఈసారి రివర్స్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈరోజే ఫలితాలు వెల్లడవ్వగా.. రిజల్ట్స్ వచ్చిన కొన్ని గంటల్లోనే బీఆర్ఎస్ నుంచి గెలిచిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. ఫలితాలు వచ్చిన రోజే టీపీసీసీ అధ్యక్షుడు

మిగతా 3 లో

## తెలంగాణ ఎన్నికల్లో అత్యధిక.. అత్యల్ప మెజార్టీలు వచ్చింది వీరికే..!



జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఈసారి ఆసక్తికర అంశాలు ఉన్నాయి. చాలా స్థానాల్లో హోరాహోరీ పోరు కొనసాగిన తరుణంలోనూ కొందరు అభ్యర్థులు మంచి మెజార్టీతో గెలుపొందారు. కాంగ్రెస్ వేవ్‌లోనూ బీఆర్ఎస్ అభ్యర్థి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ సాధించారు. అలాగని ఎప్పుడూ అత్యధిక మెజార్టీ సాధించే హరీష్ రావు కూడా కాదు. ఆయన కంటే ఎక్కువ మెజార్టీ సాధించి కుత్బుల్లాపూర్ అభ్యర్థి కేపీ వివేకానంద్ కొత్త రికార్డు సృష్టించారు. కేవలం 268 ఓట్లతో విజయం సాధించిన అభ్యర్థి కూడా ఉన్నారు. రాష్ట్రంలో అత్యధిక, అత్యల్ప ఓట్ల తేడాతో విజయం సాధించిన అభ్యర్థులు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 65 సీట్లు, బీఆర్ఎస్ పార్టీ 39 సీట్లు గెలుచుకోగా.. అందులో చాలా మంది అభ్యర్థులు తమ ప్రత్యర్థుల మీద భారీ మెజార్టీతో గెలుపొందారు. మరికొంత మంది స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. అయితే.. అత్యధిక, అత్యల్ప రెండు మెజార్టీలతో గెలిచిన ఘనత బీఆర్ఎస్ అభ్యర్థుల ఖాతాలోనే పడటం

మిగతా 3 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## 40 ఏళ్ల తర్వాత కేసీఆర్‌కు తొలి ఓటమి..!

నాయకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి అయ్యారు. కాలేజీ రోజుల నుంచే నాయకత్వ స్థానాల్లోకి వెళ్ళాలని కలగన్న కేసీఆర్ ఆ దిశగా తన మొదటి ప్రయాణాన్ని పరాజయంతో ప్రారంభించారు. డిగ్రీలో విద్యార్థి సంఘం అధ్యక్ష పదవికి పోటీ చేసి ఓడిపోయారు. కాంగ్రెస్ నేత అనంతుల మదన్ మోహన్ వద్ద శిష్యరికం చేసిన కేసీఆర్.. రాజకీయాలను అర్థం చేసుకునే ప్రయత్నం చేశారు. ఆయన ఓసారి ఏదైనా ఉద్యోగం ఇప్పిస్తానని అంటే.. నేను ఉద్యోగం చేయను, రాజకీయాల్లోకి వస్తానని చెప్పారు. డిగ్రీ పూర్తి కాగానే అసలు రాజకీయాలు రాష్ట్రంలో కాదు ఢిల్లీలోనే జరుగుతున్నాయని భావించిన కేసీఆర్ ఎమర్జెన్సీ విధించిన సంవత్సరం ఢిల్లీకి వెళ్లి సంజయ్ గాంధీ నాయకత్వంలోని యూత్ కాంగ్రెస్‌లో చేరారు.

తర్వాత ఎన్టీఆర్ 1983లో స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు. సిద్ధిపేట నియోజకవర్గం నుంచి తన రాజకీయ గురువు మదన్ మోహన్ మీదే పోటీ చేసి 877 ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయారు. అయితే, 1985 ఎన్నికల్లో మళ్లీ టీడీపీ తరఫున బరిలోకి దిగి తన రాజకీయ జీవితంలో తొలి విజయాన్ని అందుకున్నారు. ఆ తరువాత కేసీఆర్ మళ్లీ వెనక్కి తిరిగి చూడలేదు. వరసగా ఏడుసార్లు అసెంబ్లీకి... ఐదుసార్లు పార్లమెంటుకు ఎన్నికయ్యారు. 1987లో ఎన్టీఆర్ క్యాబినెట్‌లో చేరి మొదటిసారి మంత్రి అయ్యారు. 1997లో చంద్రబాబు మంత్రివర్గంలో రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కానీ, 1999 ఎన్నికల్లో గెలిచిన కేసీఆర్‌కు చంద్రబాబు మంత్రి పదవి ఇవ్వకపోగా.. డిప్యూటీ స్పీకర్ పదవిని కట్టబెట్టారు. తనకు క్యాబినెట్లో స్థానం కల్పించకపోవడంతో తీవ్రంగా విబేధించిన కేసీఆర్ టీడీపీ నుంచి బయటకు వచ్చి.. తెలంగాణ ఉద్యమాన్ని భుజానికెత్తుకున్నారు.

2001 ఏప్రిల్ 7న తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపించారు. అప్పటి నుంచి తెలంగాణ సాధించేవరకూ విశ్రమించని కేసీఆర్.. రాజీనామా అనే ఆయుధంతో ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారు. ప్రత్యేక తెలంగాణ పట్ల ప్రజల్లో అవగాహన పెంచడానికి ఉపఎన్నికలను ఆయన ఎంతో సమర్థవంతంగా వాడుకున్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత వరుసగా రెండుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. కానీ, ఈ ఎన్నికల్లో ఆయన పార్టీ ఓడటంతోపాటు.. కామారెడ్డి స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి వెంకట రమణారెడ్డి చేతిలో 6741 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

## కాంగ్రెస్‌కు కంగ్రాట్స్..

వచ్చిన ఫలితాల నుంచి ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుంటామని చెప్పుకొచ్చారు.

### కాంగ్రెస్ గెలుపుపై కేటీఆర్ ట్వీట్

తెలంగాణ ఎన్నికల్లో ఫలితాలు వెల్లడయ్యాయి. ఎగ్జిట్ పోల్స్ చెప్పినట్టుగానే.. ఫలితాలు పూర్తిగా కాంగ్రెస్‌కు పట్టం కట్టాయి. అధికారం చేపట్టేందుకు కావాల్సిన పూర్తి మెజార్టీని కాంగ్రెస్ సాధించింది. ఈ క్రమంలో.. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ పార్టీకి వరుసగా రెండు సార్లు అధికారం ఇచ్చిన తెలంగాణ ప్రజలకు కేటీఆర్ రుణపడి ఉంటానని కేటీఆర్ పేర్కొన్నారు. అయితే.. ఈరోజు ఫలితం గురించి బాధలేదు కానీ.. వచ్చిన ఫలితాలు మాత్రం ఆశించిన స్థాయిలో లేకపోవటం మాత్రం కచ్చితంగా నిరాశ కలిగించాలని కేటీఆర్ చెప్పుకొచ్చారు. అయితే.. ఈ ఫలితాలను ఓ పాఠంగా తీసుకుంటామని.. తిరిగి పుంజుకునేందుకు దీన్ని ఒక అనుభవంగా మార్చుకుంటామని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఇక చివర్లో.. అధికారానికి కావాల్సిన మెజార్టీని సాధించిన కాంగ్రెస్‌కు కేటీఆర్ అభినందనలు తెలిపారు.

ఇదిలా ఉంటే.. నిన్న రాత్రి వరకు కూడా బీఆర్ఎస్ మూడోసారి అధికారం చేపట్టనుందన్న ధీమాను కేటీఆర్ వ్యక్తం చేశారు. హ్యాట్రిక్ లోడింగ్ 3.0.. సంబురాలకు సిద్ధమవ్వండి అంటూ.. తుపాకీతో గురిపెట్టిన ఫొటోను ట్వీట్ చేశారు. అయితే.. ఆ ట్వీట్‌ను రీట్వీట్ చేసిన కేటీఆర్.. గురి తప్పిందని ఒప్పుకున్నారు. అయితే.. పోలింగ్ తర్వాత వెల్లడైన ఎగ్జిట్ ఫలితాలను కూడా.. కేటీఆర్ పట్టించుకోలేదు. గతంలో కూడా ఎగ్జిట్ ఫలితాలు తారుమారు అయ్యాయని.. ఈసారి కూడా బీఆర్ఎస్ అదే నిరూపిస్తుందని కేటీఆర్ నమ్మకాన్ని వ్యక్తం చేశారు. మరోవైపు.. కేసీఆర్ కూడా అంతే ధీమాను వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మరోసారి అధికారం చేపట్టనుందని.. నేతలకు ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. అయితే.. ఎగ్జిట్ పోల్స్ మాత్రం కాంగ్రెస్‌కు పూర్తి పట్టం కట్టగా.. ఆ పార్టీ పూర్తి ధీమాతో ఉండగా.. తుది ఫలితాల్లో పూర్తి ఆధిక్యం ప్రదర్శించిన విజయ బావుటా ఎగుర వేసింది.

## జయభేరి ముందే చెప్పింది...

**తెలంగాణ రాష్ట్ర చరిత్రలో నిశ్శబ్ద విప్లవం వెనక ఎవరికి ఎన్ని సీట్లు అని గతంలోనే జయభేరి కుండ బద్దలు కొట్టినట్టు విశ్లేషణ తేల్చింది... తెలంగాణ సమకాలిక రాజకీయాల స్థితిగతులను కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ విశ్లేషణలో నిర్మొహమాటంగా నిజాయితీగా కలం పోటును సంధిస్తూ అక్షర తూటాను ఎక్కు పెట్టి రాసిన ప్రతి అక్షరం ఇవ్వాలా తెలంగాణ రాష్ట్రంలో విజయ రూపంలో సాక్షాత్కరించింది....**



కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్

# నిశ్శబ్ద విప్లవం వెనుక ఎవరికెన్ని..!

2023 సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయని నేపథ్యంలో ఆయా రాజకీయ పార్టీలు మాకు 60 పైనే అని ఒక పార్టీ అంటే మాకు 80 చిల్లర అని మరొక పార్టీ కాదు 70 నుంచి 75 మాకే అని మరొక పార్టీల ప్రచారం జోరుగా సాగుతోంది... ఈ సందర్భంగా జయభేరి సమగ్ర విశ్లేషణలో భాగంగా కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ రాజకీయ విశ్లేషణ...

జయభేరి, హైదరాబాద్ :

కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్

# తెలంగాణ హస్త గతం

# కేసీఆర్ ఫామ్ హౌస్ పయనం

**2023 తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో ఊహించినట్లే బిఆర్ఎస్ పార్టీ పాలనపై విసుకు చెందిన ప్రజలు ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీని నమ్మి ఐదేళ్లు అవకాశాలు కట్టబెట్టారు... ఈమధ్య జరిగిన రాజకీయ పరిణామాలపై జయభేరి కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ సమగ్ర రాజకీయ విశ్లేషణ..**





...కడారి శ్రీనివాస్
సీనియర్ రాజకీయ విశ్లేషకులు
9848 962 799

జయభేరి, హైదరాబాద్ :

బక్కోడు బకాసురుడు ధరణి పేరుట తెలంగాణ భూములన్ని ఆక్రమించిండు అని అన్న రేవంత్ రెడ్డి మాట తెలంగాణ ప్రజలు నమ్మినట్టే కనిపిస్తోంది.. తెలంగాణ రాష్ట్రాన్ని తమ ఖాతాలో వేసుకోవడానికి బిజెపి టిఆర్ఎస్ కాంగ్రెస్ లు త్రిముక పోటీలు ఒకరి కంటే ఒకరు జోరుగా వాగ్దానాలు చేసి తెలంగాణ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేశారు. తెలంగాణ ప్రజలను ఎంత ఉక్కిరిబిక్కిరి చేసినా ఒకే ఆలోచనలతో తెలంగాణ ప్రజలు తమ ఓటు ద్వారా బలంగా అటు బిఆర్ఎస్కు ఇటు బిజెపికి గట్టి బుద్ధి చెప్పారు... అలాగే కాంగ్రెస్కు కూడా ఒక చురకని అంటించారు. గజ్వేల్ లో కామారెడ్డిలో రెండుసార్లు పోటీ చేసిన రేవంత్ రెడ్డి ఈటెల రాజేందర్ కేసీఆర్ను ఒక్కొక్క చోటనే గెలిపించి ప్రజాభిప్రాయం అంటే ఏంటో మరొకసారి రుజువు చేశారు..

**తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు 14 సంవత్సరాల ఉద్యమ పోరాటాన్ని 69 నాటి తెలంగాణ కలని సహకారం చేయడానికి నడుము కట్టి డిసెంబర్ 9 ప్రకటనతో 2014 జూన్ 1న తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం, ఉద్యమ పార్టీగా ఉన్న తెలంగాణ రాష్ట్ర సమితి రాజకీయ పార్టీగా మారడం మొట్టమొదటిసారి జరిగిన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించి అధికారాన్ని దక్కించుకొని 2018ని మరో ఎన్నికల్లో కూడా విజయం సాధించి పరిపాలన కొనసాగించింది. ఇంతవరకు బాగానే ఉన్నా రెండుసార్లు అధికారం దక్కించుకున్న టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఉనికిని కోల్పోయేలా భారత రాష్ట్ర సమితిగా రూమ్ ప్రాంతం చెందిన నాటినుంటే తెలంగాణ రాష్ట్ర సమితి గ్రాఫ్ పడిపోయిందని చెప్పాలి. ఎందుకంటే జై తెలంగాణ అంటే కోటి గొంతులు జై తెలంగాణ అన్న నేల ఇది... ఆత్మ గౌరవ నినాదాన్ని వలస ఆంధ్రుల పెత్తనాలని కాదని ఎదురు నిలిచి తుపాకులకు ఎదురు రెడ్డి ప్రాణాలు సైతం పోగొట్టుకున్న తెలంగాణ బిడ్డలు తెలంగాణ రాష్ట్ర కలను సాధించి పెట్టిన తరువాత కూడా అదే పాలనను తట్టుకోలేక పోయారు... నీళ్లు నిధులు నియామకాల పేరిట తెలంగాణ సంపదను తెలంగాణ అస్తిత్వాన్ని తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బ కొట్టిన అధికార పార్టీ టిఆర్ఎస్ను ఎలాగైనా ఓడించాలని అనేకమార్లు చురకలు అంటిస్తున్నప్పటికీ ప్రజాభిప్రాయాన్ని ఖాతరు చేయలేదు కల్వకుంట్ల చంద్రశేఖర రావు... అందుకు ఉదాహరణ తెలంగాణ రాష్ట్రంలో మూడు చోట్ల ఉప ఎన్నికలు రావడం అందులో బీజేపీ నేతలు గెలవడం అధికార పార్టీ ఉన్న సీటును కోల్పోవడం ఇలా మొదలుకొని 2018 జిహెచ్ఎంసి ఎన్నికలు బిజెపి అనూహ్య రీతిలో ఇక్కడ స్థానాలను దక్కించుకోవడం డిఆర్ఎస్ పార్టీ అస్సలు కన్నెత్తైనా చూడలేదు కనీసం పట్టించుకోలేదు... ఎందుకంటే 2014లో అధికారం వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ పరిపాలన పగ్గాలు చేపట్టి సజావుగా చేసిన 2018లో అధికార అహంకారానికి లోనై పూర్తిగా దొరపెత్తనాన్ని చూపించాడు... ఈ తరుణంలోనే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన అవి వారి వారి అనుయాయులకే అందిస్తూ వారి కార్యకర్తలకి ధారాదత్తంగా తెలంగాణ సంపదను దోచిపెడుతూ కులాల పేరిట వర్గాల పేరిట స్మశానవాటికలను ఆత్మ గౌరవ భవనాలను ఏర్పరిచి తెలంగాణ నిండా మద్యం దుకాణాలను బార్ లాగా తెరిచాడు...**

ఇదే ఇక్కడ పూర్తిగా మైనస్ అయిపోయింది.. తెలంగాణ ప్రజలు గూడు లేకపోయినా కూడు లేకపోయినా ఆత్మగౌరవ తోనే వలసాంధుల పెత్తనాల కింద రజాకార్ల బూట్ల కింద నలిగిన ఉద్యమం చేపట్టిర్రు విజయ తీరాలను చేరుకున్నారు... మరి అలాంటి తెలంగాణ బిడ్డలను 9 నరేళ్ళ పాలనలో కెసిఆర్ పూర్తిగా తెలంగాణ అస్తిత్వాన్ని తెలంగాణ భూములను ధరణి ఒక సాఫ్ట్ వేరుతో పూర్తిగా భూతల్లిని చెరపట్టారు అనే ఆరోపణలు గట్టిగా వినపడ్డాయి... అయినా సరే కెసిఆర్ ఏ కోశానా తన అభిప్రాయాన్ని మార్చుకోలేదు..కెసిఆర్ ఒక రాజకీయ నాయకుడే కాదు ఆయన ఇంజనీర్ అవుతాడు కలెక్టర్ అవుతాడు సైంటిస్ట్ అవుతాడు పాటగాడుగా మారుతాడు కవిగా మారుతాడు ఏమన్నా అంటే లక్షల పుస్తకాలు చదివిన తెలంగాణకు నేను ఏం చెబితే అది ఖచ్చితంగా తెలంగాణ ప్రజలు గొర్రెల పని చేస్తారు అని ఒక అహంకారపూరితమైన ఆలోచనల నుండి బయటికి నెట్టేశారు తెలంగాణ ప్రజలు... కెసిఆర్ అంటే తెలంగాణ అంటే కెసిఆర్ అనే మాటలని తెలంగాణపై రుద్దాలనుకున్నాడు

కానీ తెలంగాణ ప్రజలు తెలంగాణ అంటే తెలంగాణ ప్రజలే అంటూ మరొక్కసారి 2023 ఎన్నికల్లో స్పష్టమైన తీర్పును అందించారు... తెలంగాణ ఉద్యమంలో పనిచేయని వారికి సైతం క్యాబినెట్లో మంత్రి పదవులు ఇచ్చి వారిని ప్రతిపక్షం లేకుండా చేసుకున్న సీఎం కేసీఆర్ కి ఈ ఓటమి ఒక గుణపాఠం కావాలి... ఓడిపోయానని ఫామ్ హౌస్ లో పడుకుంటాడో లేదంటే ప్రతిపక్షంలో అధికార పార్టీని ఎండగడతాడో ఆయన ఇష్టం... ఎందుకంటే ఖచ్చితంగా 40 సీట్లను దక్కించుకున్న బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో కూర్చోక తప్పదు...

**ఇక కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల తన ఓటమిని తట్టుకొని అవమానాలను నిందలను భరించి ఓపిక పట్టి 2023 ఎన్నికల్లో తన ప్రతాపాన్ని చూపించగలిగింది... ఆనాడు తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే అటు ఆంధ్రప్రదేశ్లో ఇటు తెలంగాణలో పార్టీ కనుమరుగవుతుంది అని తెలిసిన ఆనాడు శ్రీమతి సోనియా గాంధీ తెగించి రాజ్యాంగబద్ధంగా ఆర్టికల్ మూడవ సవరణ ప్రకారం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది.. ఈ త్యాగాన్ని కనీసం తెలంగాణ రాష్ట్రం లో 10 ఏళ్ల అధికారంలో ప్రతిపక్షంలో ఉండి ఒక్కసారి అయినా తన గొంతును విప్ప లేకపోయింది.. ఎందుకంటే దాదాపు 20 మంది ఎమ్మెల్యేలు గెలిచిన వాళ్లు బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి కాంగ్రెస్ను పూర్తిగా బొంద పెట్టారు... అలాంటి నమ్మకద్రోహశక్తులను కూడా కేసీఆర్ తన పంచన చేర్చుకొని క్యాబినెట్లో వారికి మంత్రి పదవి ఇచ్చి గౌరవించాడు... అంతేకాదు నాడు తెలంగాణ ఉద్యమాన్ని తప్పు పట్టిన ఎంతోమంది టీడీపీ నేతలను దరికి చేర్చుకొని వారికి క్యాబినెట్లో మంత్రి పదవులను ఇచ్చి వారిని కూడా తన పక్కలో పెట్టుకున్నాడు... ఇలాంటి తప్పిదాలే తెలంగాణ ప్రజలను వారి మనసులను ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశాయి... అందుకే తెలంగాణ ప్రజలు ఆత్మ గౌరవాన్ని చంపుకోలేక తెలంగాణ ద్రోహులను ఉన్నత స్థానంలో చూడలేక తమ దగ్గర ఉన్న ఓటు అనే వజ్రాయిల్ దాన్ని ఉపయోగించి ఈనాడు ఈ విషయాన్ని కాంగ్రెస్ రూపంలో ప్రజలు మరొక్కసారి గెలిచారు... నిజానికి తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేలుగా ఉన్న ఐదుగురు మంత్రులు ఓడిపోయారు అంటే వారి పరిపాలన విధానం వారి ప్రవర్తన వారి దోపిడీ ఏ మేరకు తారస్థాయికి చేరిందో మనందరం ఒక్కసారి ఎవరికి వారే ఆలోచించుకోవాలి... వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి పై కొందరు రాళ్లు రువ్వి తమ కసిని తీర్చుకున్నారని వార్తలు వెంటనే జరిగాయంటే ప్రజలు ఎంత కోపంతో ఉన్నారో అధికార పార్టీపై మనకు అర్థమవుతుంది... ఇక కాంగ్రెస్ పార్టీని ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా రేవంత్ రెడ్డి తన భుజాన వేసుకొని ఎన్నో అవమానాలను చిత్కారాలను విభేదాలు ఎదుర్కొన్న తన టిడిపి ఓటర్స్ ని గట్టిగా రాబట్టుకోవడానికి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ తెలంగాణ టిడిపి ఓటర్లను తమ వైపు తిప్పుకున్న ఘటికుడు రేవంత్ రెడ్డి... ఆయన వేసిన ప్లాను పక్కగా అమలైంది అందుకే ఇవ్వాలా నిక్కచ్చిగా నిర్మొహమాటంగా తన అభ్యర్థులకు టికెట్ కేటాయించి విజయ తీరానికి నడిపించాడు..**

ఈ పరాభవం నుండి టిఆర్ఎస్ పార్టీ గుణపాఠం నేర్చుకుంటుందా లేదంటే తెలంగాణను విడిచిపెట్టి అమెరికాకు వెళ్లి పోదామనుకుంటున్న నేతలు వెళ్లిపోతారా ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేస్తారా లేదు చూడాలి....

**మాటలు కోటలు దాటి నేతలను చూసి జనాలు తమ ఓపికను పక్కకు పెట్టి తెలంగాణ ఉద్యమ పోరాటాన్ని మరొక్కసారి రుజువు చేశారు... అధికారం వచ్చిన తర్వాత కెసిఆర్ ఉద్యమం అన్న ధర్నాలు అన్న సంఘాలు అన్న అస్సలు వినేవాడు కాదు వారిని చీడపురుగులాగా తీసేసినట్టుగా మాట్లాడేవాడు... ప్రగతి భవన్ ను తనకి ఇష్టమైన రీతిగా కట్టుకొని ఈనాడు అదే ప్రగతి భవన్ ను దాటి వెళ్లడానికి ఎంతగా తన మనసును చంపుకున్నాడు అది ఒక్కసారి గుర్తు చేసుకుంటేనే మనకే మనసు చివుక్కుమంటుంది.. ప్రజాస్వామ్యంలో అధికారం శాశ్వతం కాదు మిత్రమా ఒకటి కాదు రెండు కాదు మూడోసారి కూడా నీ అవినీతికి నీ అక్రమాలకు నీ భూ ఆక్రమణకు నీ ధన దాహానికి నీ దొర పెత్తనానికి తెలంగాణ ప్రజలు అవకాశం దక్కిస్తారు అని ఆలోచిస్తే ఇది పూర్తిగా సాగనీయం అంటూ తెలంగాణ ప్రజలు స్పష్టమైన సంకేతాన్ని అందించి ఇది తెలంగాణ ఆత్మగౌరవం అని సాటారు...**

తెలంగాణ రాష్ట్రంలో ఆయా ఎమ్మెల్యేలు అధికార పార్టీలో ఉన్నవారు ఓడిపోవడం ఆయా నియోజకవర్గాల్లో సంబరాలు అంబరాన్ని తాకే విధంగా ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.. ఎందుకంటే తెలంగాణ సహజ సంపదలను దోచుకొని కనీసం ఆర్థిక స్థితి గతి సరిగ్గా లేకపోయినా తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేలుగా ఎన్నికైన ఈ పెద్ద మనుషులు ఫామ్ హౌస్ లు, పక్కగా ఆస్తులు సంపాదించుకోవడం తెలంగాణ ప్రజలకు ససేమిరా నచ్చలేదు... ఎందుకంటే తెలంగాణ సొమ్మును తెలంగాణ ప్రజలు అనుభవించాలి కానీ తెలంగాణను ఉద్ధరిస్తాం తెలంగాణ ప్రజల సంక్షేమాన్ని అభివృద్ధిని చూస్తాం అన్న పెద్ద మనుషులు ఎన్ని ఆస్తులు ఎలా కూడగట్టుకుంటారు అనేది ప్రజలు బాగా ఆలోచించారు... అందుకే కాబోలు నిర్మొహమాటంగా తీసి పక్కన పెట్టేశారు..

ఏది ఏమైనా 2023 సంవత్సరం నుంచి మరొక ఐదేళ్లు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అందిపుచ్చుకునే ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీకి ఆల్ ద బెస్ట్ చెబుతూ ప్రజా రంజకంగా పరిపాలన కొనసాగించాలని కోరుతున్న.. ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను పక్కాగా అమలు చేసి తెలంగాణ ప్రజలకు రైతుబంధు కాని పించన్లకు విషయంలో కానీ సంక్షేమ విషయంలో ఎక్కడ రాజీ పడకుండా విద్యుత్ రంగంలో ఎన్నో అనుమానాలను రేకెత్తించిన కేసీఆర్ ని అవి పొట్టి మాటలు అని తేల్చేసే విధంగా తెలంగాణ ప్రజలకు విద్యుత్తును అందించే విధంగా పనిచేయాలి.. లేని పక్షంలో ఐదేళ్లకే మళ్లీ తెలంగాణ ప్రజలు మరో విప్లవానికి తెర లేపుతారు ఆత్మగౌరవం నినాదంతో కాంగ్రెస్ పార్టీని ఓడగొట్టే అవకాశం లేకపోలేదు... ఇది అక్షర సత్యం.. ఇదే నిజం....

# రేవంత్ రెడ్డి.. ప్రగతి భవన్ పేరు మార్పు!

జయభేరి, హైదరాబాద్ :

కాంగ్రెస్ గెలుపుపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్పందించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు తమ తీర్పునుయ ప్రకటించారన్నారు. ప్రతి ఒక్కరికి ప్రగతి భవన్‌లోకి ప్రవేశం ఉంటుందని తెలిపారు.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుపై రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. డిసెంబర్ 3, 2009న శ్రీకాంతచారి అమరుడయ్యాడని, ఇవాళ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు విలక్షణ తీర్పు ఇచ్చి శ్రీకాంతాచారికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు కృతజ్ఞత తెలిపే అవకాశం ఇచ్చినందుకు ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అధికారం అప్పగించి మాపై మరింత బాధ్యతను పెంచారన్నారు. జోడో యాత్ర ద్వారా తెలంగాణలో రాహుల్ గాంధీ స్ఫూర్తిని నింపారన్నారు. తెలంగాణతో తమది కుటుంబ అనుబంధమని చెప్పి రాహుల్ గాంధీ ప్రజల్లో విశ్వాసం నింపారన్నారు రేవంత్ రెడ్డి.

రాహుల్ గాంధీ అండతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించిందన్నారు. ఈ విజయాన్ని తెలంగాణ అమర వీరులకు అంకితమిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. త్వరలోనే తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని వెల్లడించారు. ప్రభుత్వ నిర్ణయాలపై ప్రతిపక్షాలు హేతుబద్ధంగా వాదించేందుకు కాంగ్రెస్ అవకాశం ఇస్తుందన్నారు. ప్రజల తీర్పుకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నారు రేవంత్ రెడ్డి..ప్రభుత్వ ఏర్పాటు కార్యక్రమానికి విపక్షాలతోపాటు అందరినీ ఆహ్వానిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని భరోసానిచ్చారు. ప్రభుత్వంలో సీపీఐ, జనసమితి ఆలోచనలను స్వీకరిస్తామన్నారు. కూటమి గెలుపుకు సహకరించినందుకు సీపీఐ, కోదండరాం కి కృతజ్ఞతలు తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు.

ప్రజా తీర్పును బీఆర్ఎస్ శిరసావహించాలన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు వారి వైపు నుంచి సహకారం ఉంటుందని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణకు బీఆర్ఎస్ సహకరిస్తుందని ఆశిస్తున్నామన్నారు. పరిపాలన ఇక గతంలోలా ఉండని రేవంత్ రెడ్డి తెలిపారు. సచివాలయ గేట్లు సామాన్యులకు తెరిచే ఉంటాయని, ప్రగతి భవన్ ను డాక్టర్ బాబాసాహెబ్ అంబెద్కర్ భవన్‌గా మారుస్తామన్నారు. సామాన్యులకు కూడా ప్రగతి భవన్‌లోకి ప్రవేశం ఉంటుందన్నారు.



మొదటిపేజీ తరువాయి

## జంపింగులు షురూ...

రేవంత్ రెడ్డిని కలిసి అందరినీ అవాక్కయ్యేలా చేశారు. ఆయన రేవంత్ రెడ్డిని కలిసిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్ కూడా అయ్యింది. ఆ ఫొటోలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా ఉండగా.. ఇక ఆయన కాంగ్రెస్‌లో చేరటం దాదాపు ఖరారైనట్టుగానే కనిపిస్తోంది. అయితే.. తన ప్రాంత అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్టు వెంకట్రావు చెప్తున్నట్టు తెలుస్తోంది. ఎస్టీ రిజర్వ్‌డ్ అయిన భద్రాచలం నుంచి బీఆర్ఎస్ తరపున బరిలో దిగిన తెల్లం కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్యపై 5719 ఓట్ల తేడాతో గెలుపొందటం గమనార్హం. ఇదిలా ఉంటే.. బీఆర్ఎస్ ఓడిపోవటంతో అధికారం చేపట్టనున్న కాంగ్రెస్ పార్టీలో జంప్ అయ్యేందుకు మరికొంత మంది గులాబీ నేతలు కూడా పక్కచూపులు చూస్తున్నట్టు లీకులు వస్తున్నాయి. అందులో నలుగురు మాత్రం సన్నిహితుల వద్ద ప్రస్తావన తీసుకొచ్చి సలహాలు కూడా తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఇక కొందరైతే.. కాంగ్రెస్ ముఖ్య నేతలను కలిసి తమ మనసులోని మాటను చెప్పకనే చెప్పినట్టు సమాచారం. ఎగ్జిట్ పోల్స్ వెలువడిన సందర్భంగా.. కాంగ్రెస్ సీనియర్ నేత రేణుకా చౌదరి సహా కొందరు నేతలు కూడా.. బీఆర్ఎస్ నేతలు తమతో టచ్‌లో ఉన్నారంటూ చెప్పటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైతే.. తెల్లం వెంకట్రావ్ బయటికి రాగా.. మరో నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నేతలతో టచ్‌లోకి వచ్చినట్టు తెలుస్తోంది. వాళ్లు మాధవరం కృష్ణారావు, సబితా ఇంద్రారెడ్డి, వివేకానంద, అరికపూడి గాంధీగా లీకులు వస్తున్నాయి. ఇక బీజేపీలో గెలిచిన పలువురు నేతలు కూడా కాంగ్రెస్‌వైపు చూస్తున్నట్టు సమాచారం అందుతోంది. అయితే.. ఫలితాల రోజే.. ఇలాంటి వార్తలు వస్తుండగా.. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ఏర్పటయ్యే సరికి ఎంత మంది జంపింగులు బయటికి వస్తారనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

## అత్యల్ప మెజార్టీలు వచ్చింది వీరికే..!

గమనార్హం. రాష్ట్రంలోని 119 స్థానాల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందింది.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద. ఈ స్థానంలో బీజేపీ నుంచి పోటీ చేసిన అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్‌పై వివేకానంద ఏకంగా.. 85,576 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. వివేకానంద్‌కు మొత్తం 1,87,999 ఓట్లు పోలవగా.. కూన శ్రీశైలం గౌడ్‌కు 1,02,423 ఓట్లు పడ్డాయి. ఇక ఇదే స్థానం నుంచి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డికి కూడా 1,01,554 ఓట్లు పోలయ్యాయి. ఆ తర్వాత.. సిద్దిపేటలో హరీశ్ రావు ఈసారి 82 వేల ఓట్ల తేడాతో విజయం సాధించారు. హరీశ్ రావుకు 1,05,514 ఓట్లు పడగా.. కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరి కృష్ణకు 23,206 ఓట్లు పడ్డాయి. బీజేపీ అభ్యర్థి దూది శ్రీకాంత్ రెడ్డికి 23,201 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ బీఎస్పీ అభ్యర్థి చక్రధర్ గౌడ్‌కు 16,610 ఓట్లు పడ్డాయి. గతంలో హరీశ్ రావుకు లక్షా 18 వేల మెజార్టీతో గెలుపొందటం గమనార్హం. మరోవైపు.. చంద్రాయాణగుట్ట నుంచి పోటీ చేసిన అక్బరుద్దీన్ ఓవైసీ బీఆర్ఎస్ అభ్యర్థి ముప్పి సీతారామ రెడ్డిపై 81,660 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆ తర్వాత.. కూకట్ పల్లి నుంచి బరిలో దిగిన బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణా రావు.. కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్‌పై 70387 వేల తేడాతో విజయం సాధించారు. ఆ తర్వాత.. నకిరేకల్ నుంచి బరిలో దిగిన కాంగ్రెస్ అభ్యర్తి వేముల వీరేషం.. బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యపై 68,839 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మరోవైపు.. రాష్ట్రంలోనే అత్యంత స్వల్ప మెజార్టీ నమోదైంది చేవెళ్లలో. ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య 268 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన భీమ్ భరత్ పామెనపై విజయం సాధించారు. యాదయ్యకు మొత్తం 76,218 ఓట్లు పడగా.. భరత్‌కు 75,950 ఓట్లు పోలయ్యాయి. బీజేపీ అభ్యర్థి కేఎస్ రత్నంకు 38,455 ఓట్లు పడ్డాయి. ఇదే స్థానం నుంచి పోటీ చేసిన బీఎస్పీ తరపున పోటీ చేసిన రాజ మహేంద్ర వర్మకు 1720 ఓట్లు పడగా.. మరో నలుగురు అభ్యర్థులకు ఒక్కొక్కరికి కనీసం 380కిపైగా ఓట్లు పోలయ్యాయి. యాకత్పురా ఎంఐఎం అభ్యర్థి జఫర్ హుస్సేన్.. ఎంబీటీ అభ్యర్థిపై 878 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆ తర్వాత జుక్కల్ కాంగ్రెస్ అభ్యర్థి తోట లక్ష్మీకాంత రావు.. బీఆర్ఎస్ అభ్యర్థి హన్మంత్ షిండేపై 1152 ఓట్ల తేడాతో విజయం సాధించారు. దేవరకద్ర నుంచి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి మధుసూదన్ రెడ్డి.. బీఆర్ఎస్ అభ్యర్థి ఆల్ల వెంకటేశ్వర రెడ్డిపై 1392 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఇక్కడ బీజేపీ నుంచి పోటీ చేసిన కొండా ప్రశాంత్ రెడ్డికి 13,164 ఓట్లు పడగా.. బీఎస్పీ అభ్యర్థి బసిరెడ్డి సంతోష్ రెడ్డికి 1909 ఓట్లు పోలయ్యాయి. ఇక.. నాంపల్లిలోనూ కాంగ్రెస్ నేత ఫిరోజ్ ఖాన్ 2037 స్వల్ప తేడాతో.. ఎంఐఎం అభ్యర్థి, మాజీ మేయర్ మాజిద్ హుస్సేన్ చేతిలో ఓడిపోయారు. భద్రాచలంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్య 5719 ఓట్ల తేడాతో ఓడిపోయారు. బీఆర్ఎస్‌కు చెందిన డాక్టర్ తెల్లం వెంకట్రావ్ ఆయనపై గెలిచారు. పొంగులేటి వర్గానికి చెందిన వెంకట్రావ్ ఆయనతో పాటు కాంగ్రెస్‌లో చేరారు. కానీ భద్రాచలం టికెట్ దక్కదనే ఉద్దేశంతో వెంటనే యూటర్న్ తీసుకున్నారు. భద్రాచలంలో సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేసిన కరం పుల్లయ్యకు 5860 ఓట్లు పడ్డాయి.

# మేడ్చల్ గడ్డ.. మల్లారెడ్డి అడ్డా

జయభేరి, మేడిపల్లి :

మేడ్చల్ నియోజకవర్గం మల్లొకసారి మల్లారెడ్డికి మంచి అవకాశాన్ని అందజేసింది.. పాలమ్మిన పూల అమ్మిన అని వినూత్నమైన రీతిలో తన ప్రచారాన్ని కొనసాగించిన మల్లారెడ్డి తనదైన రాజకీయ అనుభవంతో మేడ్చల్ ప్రజల మన్నలను అందుకున్నాడు.. నిజానికి చదువు రాకపోయినా తన ఆర్థిక అభివృద్ధి దిశలో ఎంతగా కష్టపడ్డాడు మేడ్చల్ నియోజకవర్గం లో అభివృద్ధి సంక్షేమం విషయంలో ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను స్కీములను అభివృద్ధి విషయంలోనూ ఎక్కడ రాజీ పడకుండా మల్లారెడ్డి తనదైన మార్కుతో ప్రగతి పథంలో నిలిపాడు.. అందుకే ప్రజలు ఆయనను మరొక్కసారి ఎమ్మెల్యేగా గెలిపించారేమో... నిజానికి మల్లారెడ్డి ఆర్థికంగా తనకి ఎటువంటి ఇబ్బందులు లేకపోయినా కేవలం ప్రజా జీవితంలోని ప్రజలకు సేవ చేయడంలోనే నా జీవితం మొత్తం త్యాగం చేస్తా అనే ఒక స్టేట్మెంటు తెలంగాణ ప్రజల్లో సెంటిమెంటును రగిలించింది.. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం చేసికించుకునే లాగా మ్యాజిక్ ఫిగర్ సంపాదించిన మేడ్చల్ నియోజకవర్గం లో అస్సలు కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ను పూర్తిగా పక్కన పెట్టేశారు... తెలంగాణ ప్రభుత్వంలో మల్లారెడ్డికి మించిన నాయకుడు లేడని మరొక్క మారు తమ ఓటు ద్వారా రుజువు చేశారు... అధికారం దక్కించుకున్న మల్లారెడ్డి మరి పూర్తిగా ప్రజలకు న్యాయం చేయాలని పార్టీ అధికారంలోకి రాకపోయినా ఎమ్మెల్యేగా నిధులను సమకూర్చుకొని మేడ్చల్ నియోజకవర్గ ప్రజలను అన్ని విధాలా ముందుకు తీసుకుపోవాలని మేడ్చల్ ప్రజలు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.





## మల్లారెడ్డి గెలుపుపై సంబురాలు

జయభేరి, డిసెంబర్ 3:

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో మేడ్చల్ నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలుపొందిన మల్లారెడ్డికి మద్దతుగా శామిర్ పేట్ మండలం అలియబాద్ గ్రామంలో సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్, ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేసీఆర్ గత 10 ఏళ్లలో తెలంగాణ రాష్ట్రం లో చేసిన ప్రగతి మరియ మేడ్చల్ నియోజకవర్గంలో మల్లారెడ్డి చేసిన అభివృద్ధి ని చూసి మరోసారి ఎమ్మెల్యే గా మల్లారెడ్డి విజయం సాధించారని వారు వెల్లడించారు. ఎన్నో ఏళ్ళుగా అభివృద్ధి కి నోచుకోని తెలంగాణ రాష్ట్రం గత 10 ఏళ్లలో అభివృద్ధి లో ఇతర రాష్ట్రాలకు దీటుగా నిలిచిందని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ



జయభేరి, డిసెంబర్ 3:

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయనుండడంతో మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ మండలం లాల్ గాడి మలక్ పేట్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు తలారి సాయిబాబు ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంచుతూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించారు. నీళ్లు నిధులు, నియామకాలు అంటూ అధికారంలోకి వచ్చిన కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేసారని ఆరోపించారు. కేసీఆర్ మోసాన్ని ప్రజలు గుర్తించారని అందుకే ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వం లో కాంగ్రెస్ కార్యకర్తలందరు కలసికట్టుగా పని చేసి ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్, ఉపేందర్, బాబు,దాసరి వెంకటేష్,పాండు, శంకర్, ఆకుల యాదగిరి, వినయంత్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.



## లాల్ గడి మలక్ పేట్ బీఆర్ఎస్ సంబురాలు

జయభేరి, డిసెంబర్ 3:

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల ఫలితాల్లో మేడ్చల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా విజయం సాధించిన మల్లారెడ్డి కి మద్దతుగా శామిర్ పేట్ మండలం లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో సర్పంచ్ చిందు వనజ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిజె ఆటపాటలతో హోరెత్తించారు, మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి వైపే నియోజకవర్గ ప్రజలు ఉన్నారని, అందుకే మరోసారి మల్లారెడ్డికి ఈ ప్రాంత ఓటర్లు పట్టం కట్టారని పేర్కొన్నారు. మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధి మల్లారెడ్డికే సాధ్యం అని వారు స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆకుల వెంకటేష్, ఎల్లమయ్య, హరిబాబు,కైరా నర్సింగ్ రావు, అశోక్, రవి, మచ్చ అశోక్, కైరా బాబు,మైసం గూడ కృష్ణ, స్థానిక నేతలు పాల్గొన్నారు..

## గెలిచిన అభ్యర్థులు వీళ్లే..!

1 సిర్పూర్... పాల్వాయి హరీష్ బాబు-.. బీజేపీ
2 చెన్నూరు... గడ్డం వివేకానంద్... కాంగ్రెస్
3 బెల్లంపల్లి... గడ్డం వినోద్... కాంగ్రెస్
4 మంచిర్యాల... కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు... కాంగ్రెస్
5 ఆసిఫాబాద్... కోవా లక్ష్మి... బీఆర్ఎస్
6 ఖానాపూర్... వెడ్మ భొజ్జు... కాంగ్రెస్
7 ఆదిలాబాద్... పాయల్ శంకర్... బీజేపీ
8 బోథ్... అనిల్ జాదవ్... బీఆర్ఎస్
9 నిర్మల్... మహేశ్వర్ రెడ్డి... బీజేపీ
10 ముథోల్... రామారావు పవార్... బీజేపీ
11 ఆర్మూర్... పైడి రాజశేఖర్ రెడ్డి... బీజేపీ
12 బోధన్... పి.సుదర్శన్ రెడ్డి... కాంగ్రెస్
13 జుక్కల్... తోట లక్ష్మీకాంతరావు... కాంగ్రెస్
14 బాన్సువాడ... పోచారం శ్రీనివాస రెడ్డి... బీఆర్ఎస్
15 ఎల్లారెడ్డి... కె. మదన్ మోహన్ రావు... కాంగ్రెస్
16 కామారెడ్డి... వెంకట రమణా రెడ్డి... బీజేపీ
17 నిజామాబాద్... అర్బన్ సూర్యనారాయణ... బీజేపీ
18 నిజామాబాద్... రూరల్ రేకులపల్లి భూపతి రెడ్డి... కాంగ్రెస్
19 బాల్కొండ... వేముల ప్రశాంత్ రెడ్డి... బీఆర్ఎస్
20 కోరట్ల... కల్వకుంట్ల సంజయ్... బీఆర్ఎస్
21 జగిత్యాల... టి. జీవన్ రెడ్డి... కాంగ్రెస్
22 ధర్మపురి... అడ్లూరి లక్ష్మణ్ కుమార్... కాంగ్రెస్
23 రామగుండం... మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్... కాంగ్రెస్
24 మంథని... దుద్దిళ్ల శ్రీధర్ బాబు... కాంగ్రెస్
25 పెద్దపల్లి... చింతకుంట్ల వినయ రమణ రావు... కాంగ్రెస్
26 కరీంనగర్... గంగుల కమలాకర్... కాంగ్రెస్
27 చొప్పదండి... మేడిపల్లి సత్యం... కాంగ్రెస్
28 వేములవాడ... ఆది శ్రీనివాస్... కాంగ్రెస్
29 సిరిసిల్ల... కేటీఆర్... బీఆర్ఎస్
30 మానకొండూరు... కె.సత్యనారాయణ... కాంగ్రెస్
31 హుజూరాబాద్... పాడి కౌశిక్ రెడ్డి... బీఆర్ఎస్
32 హుస్నాబాద్... పొన్నం ప్రభాకర్... కాంగ్రెస్
33 సిద్ధిపేట... హరీశ్ రావు... బీఆర్ఎస్
34 మెదక్... మైనంపల్లి రోహిత్ రావు... కాంగ్రెస్
35 నారాయణ్ఖేడ్... పట్లోళ్ల సంజీవ రెడ్డి... కాంగ్రెస్
36 ఆందోల్... దామోదర రాజనర్సింహ... కాంగ్రెస్
37 నర్సాపూర్... సునీత లక్ష్మారెడ్డి... బీఆర్ఎస్
38 జహీరాబాద్... కె.మాణిక్ రావు... బీఆర్ఎస్
39 సంగారెడ్డి... చింతా ప్రభాకర్... బీఆర్ఎస్
40 పటాన్చెరు... గూడెం మహిపాల్ రెడ్డి... బీఆర్ఎస్
41 దుబ్బాక... కొత్త ప్రభాకర్ రెడ్డి... బీఆర్ఎస్
42 గజ్వేల్... కేసీఆర్... బీఆర్ఎస్
43 మేడ్చల్... చామకూర మల్లారెడ్డి... బీఆర్ఎస్
44 మల్కాజిగిరి... మర్రి రాజశేఖర్ రెడ్డి... బీఆర్ఎస్
45 కుత్బుల్లాపూర్... కేపీ వివేకానంద్... బీఆర్ఎస్
46 కూకట్పల్లి... మాధవరం కృష్ణారావు... బీఆర్ఎస్
47 ఉప్పల్... బండారి లక్ష్మారెడ్డి... బీఆర్ఎస్
48 ఇబ్రహీంపట్నం... మల్రెడ్డి రంగారెడ్డి... కాంగ్రెస్
49 ఎల్బీ నగర్... డి.సుధీర్ రెడ్డి... బీఆర్ఎస్
50 మహేశ్వరం... సబితా ఇంద్రారెడ్డి... బీఆర్ఎస్
51 రాజేంద్రనగర్... టి.ప్రకాశ్ గౌడ్... బీఆర్ఎస్
52 శేరిలింగంపల్లి... అరెకపూడి గాంధీ... బీఆర్ఎస్
53 చేవెళ్ల... కాలె యాదయ్య... బీఆర్ఎస్
54 పరిగి... తమ్మన్నగారి రామ్మోహన్ రెడ్డి... కాంగ్రెస్
55 వికారాబాద్... గడ్డం ప్రసాద్ కుమార్... కాంగ్రెస్
56 తాండూరు... బి.మనోహర్ రెడ్డి... కాంగ్రెస్
57 ముషీరాబాద్... ముఠా గోపాల్... బీఆర్ఎస్
58 మలక్ పేట్... అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా... ఎంఐఎం
59 అంబర్పేట... కాలేరు వెంకటేశ్... బీఆర్ఎస్
60 ఖైరతాబాద్... దానం నాగేందర్... బీఆర్ఎస్
61 జూబ్లీహిల్స్... మాగంటి గోపీనాథ్... బీఆర్ఎస్
62 సనత్నగర్... తలసాని శ్రీనివాస్ యాదవ్... బీఆర్ఎస్
63 నాంపల్లి... మహ్మద్ మజీద్ హుస్సేన్... ఎంఐఎం
64 కార్వాన్... అమర్ సింగ్... బీజేపీ
65 గోషామహల్... రాజాసింగ్... బీజేపీ
66 చార్మినార్... మీర్ జుల్ఫికర్ అలీ... ఎంఐఎం
67 చాంద్రాయణగుట్ట... అక్బరుద్దీన్ ఓవైసీ... ఎంఐఎం
68 యాకుత్పుర... జాఫర్ హుస్సేన్ఎం...ఐఎం
69 బహదూర్పుర... మహ్మద్ ముబీన్... ఎంఐఎం
70 సికింద్రాబాద్... పద్మారావు గౌడ్... బీఆర్ఎస్
71 సికింద్రాబాద్... కంటోన్మెంట్ లాస్య నందిత సాయన్న... బీఆర్ఎస్
72 కొడంగల్... అనుముల రేవంత్ రెడ్డి... కాంగ్రెస్
73 నారాయణపేట... చిట్టెం పర్ణికా రెడ్డి... కాంగ్రెస్
74 మహబూబ్నగర్... యెన్నం శ్రీనివాస్ రెడ్డి... కాంగ్రెస్
75 జడ్చర్ల... అనిరుధ్ రెడ్డి... కాంగ్రెస్
76 దేవరకద్ర... ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి... బీఆర్ఎస్
77 మక్తల్... వాకిటి శ్రీహరి... కాంగ్రెస్
78 వనపర్తి... తూడి మేఘారెడ్డి... కాంగ్రెస్
79 గద్వాల... కృష్ణ మోహన్... బీఆర్ఎస్
80 అలంపూర్... విజయుడు... బీఆర్ఎస్
81 నాగర్కర్నూల్... డాక్టర్ కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి... కాంగ్రెస్
82 అచ్చంపేట... చిక్కుడు వంశీ కృష్ణ... కాంగ్రెస్
83 కల్వకుర్తి... కసిరెడ్డి నారాయణరెడ్డి... కాంగ్రెస్
84 షాద్నగర్... కె.శంకరయ్య... కాంగ్రెస్
85 కొల్లాపూర్... జూపల్లి కృష్ణారావు... కాంగ్రెస్
86 దేవరకొండ... నెనావత్ బాలూ నాయక్... కాంగ్రెస్
87 నాగార్జున సాగర్... కుందూరు జయవీర్ రెడ్డి... కాంగ్రెస్
88 మిర్యాలగూడ... బత్తుల లక్ష్మారెడ్డి... కాంగ్రెస్
89 హుజూర్నగర్... నలమడ ఉత్తమ్ కుమార్ రెడ్డి... కాంగ్రెస్
90 కోదాడ... నలమడ పద్మావతి రెడ్డి... కాంగ్రెస్
91 సూర్యాపేట... జగదీశ్ రెడ్డి... బీఆర్ఎస్
92 నల్గొండ... కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి... కాంగ్రెస్
93 మునుగోడు... కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి... కాంగ్రెస్
94 భువనగిరి... కుంభం అనిల్ కుమార్ రెడ్డి... కాంగ్రెస్
95 నకిరేకల్... వేముల వీరేశం... కాంగ్రెస్
96 తుంగతుర్తి... మందుల శ్యాములు... కాంగ్రెస్
97 ఆలేరు... బీర్ల ఐలయ్య... కాంగ్రెస్
98 జనగామ... పల్లా రాజేశ్వర్ రెడ్డి... బీఆర్ఎస్
99 స్టేషన్ ఘన్పూర్... కడియం శ్రీహరి... బీఆర్ఎస్
100 పాలకుర్తి... మామిడాల యశస్విని... కాంగ్రెస్
101 డోర్నకల్... జాటోత్ రామచందర్ నాయక్... కాంగ్రెస్
102 మహబూబాబాద్... భుక్యా మురళీ నాయక్... కాంగ్రెస్
103 నర్సంపేట... దొంతి మాధవరెడ్డి... కాంగ్రెస్
104 పరకాల... రేవూరి ప్రకాశ్ రెడ్డి... కాంగ్రెస్
105 వరంగల్ వెస్ట్... నాయిని రాజేందర్ రెడ్డి... కాంగ్రెస్
106 వరంగల్ ఈస్ట్... కొండా సురేఖ... కాంగ్రెస్
107 వర్ధన్నపేట... కేఆర్ నాగరాజు... కాంగ్రెస్
108 భూపాలపల్లి... గండ్ర సత్యానారాయణరావు... కాంగ్రెస్
109 ములుగు... డి.అనసూయ (సీతక్క)... కాంగ్రెస్
110 పినపాక... పాయం వెంకటేశ్వర్లు... కాంగ్రెస్
111 ఇల్లందు... కోరం కనకయ్య... కాంగ్రెస్
112 ఖమ్మం... తుమ్మల నాగేశ్వర రావు... కాంగ్రెస్
113 పాలేరు... పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి... కాంగ్రెస్
114 మధిర... మల్లు భట్టి విక్రమార్క... కాంగ్రెస్
115 వైరా... మాలోతు రామ్దాస్... కాంగ్రెస్
116 సత్తుపల్లి... మట్టా రాగమయి... కాంగ్రెస్
117 కొత్తగూడెం... కూనంనేని సాంబశివరావు... సీపీఐ
118 అశ్వారావుపేట... జారె ఆదినారాయణ... కాంగ్రెస్
119 భద్రాచలం... డాక్టర్ తెల్లం వెంకట్రావ్... బీఆర్ఎస్.



# NC23.. సాయి పల్లవి

యువ సామ్రాట్ నాగ చైతన్య, దర్శకుడు చందూ మొండేటి పాన్ ఇండియా చిత్రం #NC23 ప్రీప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దాదాపు నెల రోజుల క్రితమే ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభించిన టీమ్, త్వరలోనే సినిమా షూటింగ్‌ని ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తోంది. బన్నీ వాసు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, తెలుగుతో పాటు హిందీలో అనేక కల్ట్ హిట్‌లను అందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్ పై నిర్మాత అల్లు అరవింద్ ఈ చిత్రాన్ని సగర్వంగా సమర్పిస్తున్నారు.ప్రీప్రొడక్షన్ వర్క్స్‌లో భాగంగా, నిన్న సినిమాలో హీరోయిన్ కూడా టీమ్‌తో జాయిన్ అయ్యారు. అయితే ఈ రోజు మేకర్స్ ఆమె ఎవరో వెల్లడించారు. వెరీ బ్యూటీఫుల్, ట్యాలెంటెడ్ హీరోయిన్ సాయి పల్లవి వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కనున్న ఈ ప్రతిష్టాత్మక సినిమాలో హీరోయిన్ గా టీంలో చేరారు. నాగచైతన్య, సాయి పల్లవి గతంలో సూపర్ హిట్ 'లవ్ స్టోరీ' చిత్రంలో కలిసి పనిచేశారు. కొత్త సినిమాలో తమ అద్భుతమైన కెమిస్ట్రీతో మనల్ని ఉర్రూతలూగించబోతున్నారు. #NC23 నాగ చైతన్య, చందూ మొండేటి ఇద్దరికీ అత్యంత భారీ బడ్జెట్ చిత్రం అవుతుంది. హై ప్రొడక్షన్, టెక్నికల్ స్టాండర్డ్స్‌తో గ్రాండ్‌గా ఈ సినిమా రూపొందనుంది. కేవలం ప్రీ ప్రొడక్షన్ పనులకే నిర్మాతలు మంచి బడ్జెట్‌ను వెచ్చిస్తున్నారు.ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలో అనౌన్స్ చేస్తారు.



# దేవతలు తథాస్తు అన్నారేమో

నయనతార మీడియా ముందుకు రావడమే అరుదు. సినిమా ప్రమోషన్లలో కూడా ఆమె పాల్గొనరు. 'జవాన్' ప్రమోషన్‌కే ఆమె హ్యాండిచ్చేశారు. కానీ రీసెంట్‌గా చెన్నయ్‌లో అనుకోకుండా మీడియాకు చిక్కారు నయన్. ఈ సందర్భంగా 'జవాన్' గురించి మాట్లాడారు. "నేను చిన్నప్పట్నుంచీ షారుఖ్ వీరాభిమానిని. 'దిల్‌వాలే దిల్హానియా లేజాయింగే' ఓ యాభై సార్లు చూసుంటా. ఆయన్ను డైరెక్ట్‌గా చూస్తే చాలు అనుకునేదాన్ని. ఓ ఫంక్షన్‌లో ఆయన్ను కలిసే అవకాశం దొరికింది. అప్పుడు ఆయన నాతో 'నిన్ను బాలీవుడ్‌కి తీసుకెళ్లిపోతా..' అంటూ సరదాగా అన్నారు. ఆ సమయంలో బహుశా తథాస్తు దేవతలు 'తథాస్తు' అన్నారేమో. ఆయన సినిమాతోనే బాలీవుడ్‌లో అడుగుపెట్టా. బాలీవుడ్‌లో నా తొలి సినిమా ఇంత విజయం సాధించడం చాలా ఆనందంగా ఉంది." అంటూ చెప్పుకొచ్చారు నయన్. మరి బాలీవుడ్‌లో కంటిన్యూ అవుతారా? అనడిగితే "కేరక్టర్ నచ్చితే ఏ భాషలోనైనా చేస్తా.." అని సింపుల్‌గా సమాధానమిచ్చేశారు నయనతార.



# రైతు నేపథ్య కథ

సమరసింహారెడ్డి స్వీయ రచనతో హీరోగా నటిస్తున్న చిత్రం 'మగపులి'. 'ఫార్మర్ ఈజ్ ద ఫస్ట్ సిటిజన్ ఆఫ్ వరల్డ్' అనేది ఉపశీర్షిక. అక్సాఖాన్ కథానాయిక. తెలుగు శ్రీను దర్శకుడు. నారాయణస్వామి నిర్మాత. ఈ చిత్రం సోమవారం హైదరాబాద్‌లో మొదలైంది. ముహూర్తపు సన్నివేశానికి నటుడు సుమన్ క్లాప్ ఇవ్వగా, రైతు టి.రంగడు కెమెరా స్విచాన్ చేశారు. సినిమా విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు. నిరుద్యోగులు, రైతులు, డ్రైవర్లు, రాజకీయనాయకులు వీరి నేపథ్యంలో సినిమా ఉంటుందని దర్శకుడు చెప్పాడు. అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు హీరోహీరోయిన్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: భానుప్రసాద్.జె, కెమెరా: శివారెడ్డి ఎస్వీ.



# ఆ వార్తల్లో నిజం లేదు!

'ఖుషి' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది అగ్ర కథానాయిక సమంత. ప్రస్తుతం ఆమె విరామ సమయాన్ని ఆస్వాదిస్తున్నది. ఈ నేపథ్యంలో సమంత తదుపరి సినిమా ఏమిటన్నది అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నది. సల్మాన్‌ఖాన్ సరసన ఈ భామ నటించబోతున్నదని గత కొద్ది రోజులుగా వార్తలొస్తున్నాయి. విష్ణువర్ధన్ దర్శకత్వంలో అగ్ర నిర్మాణ కరణ్‌జోహార్ నిర్మించనున్న ఈ భారీ ప్రాజెక్ట్‌లో సమంతను నాయికగా ఖరారు చేశారని బాలీవుడ్‌లో కథనాలొచ్చాయి. వీటిపై సమంత స్పందించింది. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అభిమానులతో ముచ్చటించిన ఆమె తన తదుపరి సినిమాల గురించి మాట్లాడింది. సల్మాన్‌ఖాన్‌తో తాను నటిస్తున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని పేర్కొంది. 'ప్రస్తుతం నేను పూర్తిగా విశ్రాంతి తీసుకుంటున్నా. సినిమాల విషయంలో మరింత సెలెక్టివ్‌గా ఉండాలనుకుంటున్నా. రొటీన్ కథల్లో అస్సలు నటించను. దక్షిణాదితో పాటు హిందీలో కూడా ఆఫర్లొస్తున్నాయి. ఏదైనా సినిమా ఖరారైతే ఆ వివరాల్ని వెంటనే మీతో పంచుకుంటా' అని చెప్పింది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com